# కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి

- పని చేసే వారికి సముచిత స్థానం
- ఎన్నికలప్పుడు వచ్చే నాయకులను నమ్మొద్దు
- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్
- అనంతగిరిలో బూత్ స్థాయి కమిటీ సమావేశం



నడిగూడెం : సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

అనంతగిరి, అక్టోబర్ 19 : బీఆర్ఎస్ గెలుపునకు కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పిలుపునిచ్చారు. మండలంలోని శాంతినగర్‌లో గురువారం నిర్వహించిన పార్టీ బూత్, వార్డు స్థాయి కమిటీ సభ్యుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్రానికి సీఎం కేసీఆర్ పాలన శ్రీరామ రక్ష అని పేర్కొన్నారు. ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు. పని చేసే వారికి పార్టీలో సముచిత స్థానం ఉంటుందని తెలిపారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో మరిన్ని ప్రజాకర్షక పథకాలు ప్రకటించిందన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు బీఆర్ఎస్ పథకాలకు పేరు మార్చి తమ మ్యానిఫెస్టోలో పెట్టాయని, వాటిని క్షేత్రస్థాయిలో తిప్పి కొట్టాలన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ హ్యాట్రిక్ సీఎంగా అవుతారన్నారు. ఎన్నికలప్పుడు గానే కాంగ్రెస్ నాయకులు నియోజకవర్గంలో ఇండ్ల ముందుకొచ్చి ముచ్చట్లు చెబుతున్నారని, వారి వైఫల్యాలను ప్రజలకు తెలపాలని కోరారు. మండల నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా కోదాడలో బీఆర్ఎస్ జెండా ఎగురవేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గింజుపల్లి రమేశ్, ప్రధాన కార్యదర్శి మాగి యాకోబు, రైతుబంధు సమితి జిల్లా నాయకులు ఈదుల కృష్ణయ్య, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు వేనేపల్లి వెంకటేశ్వర్‌రావు, బీఆర్ఎస్ మండల నాయకులు జొన్నలగడ్డ శ్రీనివాస్‌రావు, వెంపటి వెంకటేశ్వర్‌రావు, మధుసూదన్, మట్టపల్లి శ్రీనివాస్‌గౌడ్, విశ్వేశ్వర్‌రావు, అఫ్జల్, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నడిగూడెం : సమావేశానికి హాజరైన నాయకులు

### సీఎం కేసీఆర్ పాలనే తెలంగాణకు శ్రీరామరక్ష

నడిగూడెం : సీఎం కేసీఆర్ పాలనే తెలంగాణకు శ్రీరామరక్ష అని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. మండల కేంద్రంలోని కొల్లు కోటయ్య ఫంక్షన్ హాల్‌లో గురువారం నిర్వహించిన బూత్ కమిటీ, ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు 40రోజుల పాటు క్రియాశీలకంగా పని చేయాలని సూచించారు. ఓటర్లను చైతన్యపర్చే బాధ్యత బూత్ లెవల్ కార్యకర్తలదేనన్నారు. సమావేశంలో ఎంపీపీ యాతాకుల జ్యోతీమధుబాబు, పార్టీ మండలాధ్యక్షుడు పల్లా నర్సిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు పుట్టా రమేశ్, గోసుల రాజేశ్, దేవబత్తిని సురేశ్‌ప్రసాద్, దేవబత్తిని వెంకటనర్సయ్య, బడేటి చంద్ర య్యా, శ్రీనివాస్‌రెడ్డి, అనంతుల ఆంజనేయులు, బోనగిరి ఉపేందర్, ఖలీల్ అహ్మద్ పాల్గొన్నారు.

### చిరు వ్యాపారుల సమస్యలను పరిష్కరిస్తా

కోదాడ టౌన్ : పట్టణంలోని మున్సిపాలిటీ పక్కన గల ఖాళీ స్థలంలో డబ్బా కొట్లు పెట్టుకుని జీవనం సాగిస్తున్న చిరు వ్యాపారుల సమస్యలు పరిష్కరిస్తానని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. బీఆర్ఎస్ కార్మిక సంఘం నాయకుడు నయీమ్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వ స్థలాల్లోని దుకాణాదారులకు మినీ షాపులు నిర్మించి ఉపాధి కల్పిస్తామని హామీనిచ్చారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే బీఆర్ఎస్ పార్టీ ధ్యేయమన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. సమావేశంలో వెంపటి మధు, రహీం, నవాబు, నరహరి, గుండు రామారావు, పాండు, దస్తగిరి పాల్గొన్నారు.





మంగలితండాలో నిర్మించిన వైకుంఠధామం

# అభివృద్ధి పథంలో మంగలితండా

- ప్రత్యేక గ్రామ పంచాయతీ ఏర్పాటుతో అభివృద్ధి

కోదాడ రూరల్, అక్టోబర్ 19 : మండలంలోని చిమిర్యాల పంచాయతీకి ఆవాస గ్రామమైన మంగలితండా గతంలో అభివృద్ధికి ఆమడ దూరంగా ఉండేది. స్వపరిపాలనలో భాగంగా ప్రభుత్వం తండాలను పంచాయతీలుగా గుర్తించడంతో మంగలితండా గ్రామ పంచాయతీ ఏర్పడింది. పల్లె ప్రగతి కార్యక్రమంతో ప్రస్తుతం ఈ తండా రూపురేఖలు మారిపోయింది. మురుగుతో నిండిన రోడ్లు నేడు సీసీ రోడ్లతో పరిశుభ్రత, పచ్చదనం, అభివృద్ధిలో ముందుకు సాగుతున్నది. అధికారులు, ప్రజాప్రతినిధులు తండా అభివృద్ధికి కృషి చేయడంతో పాటు అర్హులకు సంక్షేమ పథకాలు అందిస్తున్నారు.

### పల్లె ప్రగతితో పంచాయతీ అభివృద్ధి



నూతన పంచాయతీలు అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో ప్రభుత్వం పల్లె ప్రగతి కార్యక్రమంతో మంజూరు చేసిన నిధులతో తండాలో మౌలిక వసతులు ఏర్పాటు చేశాం. అవసరమైన చోట్ల ఎన్ఎస్‌పీ కాల్వలపై బ్రిడ్జిలు నిర్మించి ప్రజల కష్టాలు తొలగించాం. గ్రామంలో పూర్తిగా సీసీ రోడ్లు, డ్రైన్లతో రోడ్లపైకి మురుగు రాకుండా పట్టిష్టమైన చర్యలు తీసుకున్నాం.

**– రమావత్ పద్మాజబ్బార్, సర్పంచ్**

### చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు

- ట్రాక్టర్, ట్రాలీ, ట్యాంకర్ ఏర్పాటుకు రూ.9,23,119
- డంపింగ్ యార్డు నిర్మాణానికి రూ.2,35,000 లక్షలు.
- వైకుంఠధామం నిర్మాణానికి రూ.12,50,000
- నర్సరీ ఏర్పాటుకు రూ.50వేలు
- మొక్కల పంపిణీకి రూ.10వేలు
- పల్లె ప్రకృతి వనం ఏర్పాటుకు రూ. 1.91లక్షలు
- ఎవెన్యూ ప్లాంటేషన్ ఏర్పాటుకు రూ.4.78లక్షలు
- సీసీ రోడ్ల నిర్మాణానికి రూ. 70లక్షలు
- మురుగు కాల్వాల నిర్మాణానికి రూ. 42లక్షలు
- మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.7.92లక్షలు
- వీధి దీపాల ఏర్పాటుకు రూ.3లక్షలు
- నీళ్ల ట్యాంకు నిర్మాణానికి రూ.21.01లక్షలు

## ఉపాధి హామీలో అవకతవకలు

### ఉన్నతాధికారులు సీరియస్

చిలుకూరు, అక్టోబర్ 19 : మండలవ్యాప్తంగా గ్రామాల్లో 2021 జూలై 1నుంచి 2023 మార్చి 31వరకు నిర్వహించిన ఉపాధి హామీ పనులపై గురువారం సామాజిక తనిఖీ నిర్వహించారు. సుమారు 2వేల పనులకు సంబంధించి రూ.7కోట్ల పనులు జరగగా రూ.6కోట్లు ఉపాధి హామీ కూలీలకు, కోటి రూపాయలు మెటీరియల్‌కు చెల్లించారు. ఈ సందర్భంగా ఏడాది పొడవునా చేసిన పనులకు, నగదు చెల్లింపుల్లో తేడాలు ఉండటం, మస్టర్ల నిర్వహణ సరిగా లేకపోవడంపై ఉపాధి హామీ అధికారుల, ఫీల్డ్ అసిస్టెంట్లపై ఉన్నతాధికారులు మండిపడ్డారు. కంప్యూటర్ ఆన్‌లైన్ విధానంలోనూ పత్రాలు సరిగ్గా లేకపోవడంపై ప్రశ్నించగా అధికారులు మీనమేషాలు లెక్కించారు. పనిచేసిన దినాలకు కంటే పనికి వచ్చిన వారి సంఖ్య తక్కువగా ఉండటం సామాజిక తనిఖీలో వెలుగు చూశాయి. దీంట్లో మండలంలోని ఉపాధి హామీ అధికారుల నిర్లక్ష్యంగా ఉన్నదని అధికారులు హెచ్చరించారు. తనిఖీలోని రికార్డులను సమగ్రంగా కలెక్టర్‌కు నివేదిస్తామని తెలిపారు. పద్ధతి మార్చుకోకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో పీడీ కిరణ్‌కుమార్, హెచ్ఆర్ మేనేజర్ ప్రవీణ్‌కుమార్ అం బుడ్స్‌మెన్ లచ్చిరాంనాయక్, క్లస్టర్ ఏపీడీ అన్సారీ, విజిలెన్స్ అధికారి ఆశ, ఎంపీడీఓ ఈదయ్య, ఏపీఓ నిర్మల, ఈసీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, తనిఖీ అధికారులు పాల్గొన్నారు.

# సంక్షేమ పాలనకు బీఆర్ఎస్‌ను గెలిపించాలి

- ఎంపీపీ చింతా కవితారెడ్డి




అల్వాలపురంలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ చింతా కవితారెడ్డి

కోదాడ రూరల్, అక్టోబర్ 19 : నియోజవర్గంలో సంక్షేమ పాలనకు ప్రజలు బీఆర్ఎస్ అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎంపీపీ చింతా కవితారెడ్డి కోరారు. గురువారం ఆమె మండలంలోని అల్వాలపురం గ్రామంలో గడపగడపకు బీఆర్ఎస్ మల్లన్న కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. అంతకుముందు ఆంజనేయ స్వామి, శివాలయంలో బీఆర్ఎస్ అభ్యర్థి గెలవాలని కోరుతూ ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మీసాల శోభారాణి, చిమిర్యాల పీఏసీఎస్ చైర్మన్ ముత్తవరపు రమేశ్, పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

- బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సైదులు
- సిరికొండలో ముఖ్య కార్యకర్తల సమావేశం



సమావేశంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

మోతె, అక్టోబర్ 19 : వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శీలం సైదులు అన్నారు. మండలంలోని సిరికొండ గ్రామంలో గురువారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కార్యకర్తలు క్రియాశీలకంగా పని చేయాలన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు ఏలూరు వెంకటేశ్వర్‌రావు, మాజీ ఎంపీపీ ఆరె లింగారెడ్డి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి, ఎంపీటీసీ మద్ది మధుసూదన్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు శివరంజన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కాంపాటి వెంకన్న, ఎంపీటీసీ సంద్ర పద్మామధు, సర్పంచ్ పురుషోత్తం, మంజులరెడ్డి, సతీశ్‌రావు, జానీపాష, ఉప సర్పంచ్ మధు, శ్రీశైలం, జమాల్ పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

నడిగూడెం, అక్టోబర్ 19 : ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏపీఎం రామలక్ష్మి కోరారు. మండలంలోని సిరిపురం, నారాయణపురం గ్రామాల్లో గురువారం ఏర్పాటు చేసిన ఐకేపీ కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. కేంద్రాలకు నాణ్యమైన ధాన్యం తెచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యానికి మేలు

- ప్రకృతి వ్యవసాయ సామాజిక కార్యకర్త గోపి

నడిగూడెం, అక్టోబర్ 19 : ప్రకృతి వ్యవసాయం చేసి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ప్రకృతి వ్యవసాయ సామాజిక కార్యకర్త మొలుగూరి గోపి రైతులకు సూచించారు. మండలంలోని వల్లాపురం, రత్నవరం గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయంపై గురువారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంతో భూసారం పెరిగి చీడపీడల ఉధృతి తక్కువగా ఉంటుందన్నారు. రసాయన ఎరువులకు బదులు సొంతంగా కషాయాలు తయారు చేసుకోవడంతో ఖర్చు తగ్గుతుందన్నారు. కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

## మిరప తోటల్లో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

- గడ్డిపల్లి కేవీకే శాస్త్రవేత్త నరేశ్

మోతె, అక్టోబర్ 19 : మిరప తోటల్లో చీడపీడల నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని గడ్డిపల్లి కేవీకే శాస్త్రవేత్త నరేశ్ రైతులకు సూచించారు. గురువారం ఆయన మండలంలోని సర్వారం గ్రామంలో మిరప తోటలను పరిశీలించి మాట్లాడారు. మిరప తోటల్లో ఆశించే చీడపీడల నివారణ, సమగ్ర యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. మిరపలో తామర పురుగులు, నల్లి, తెల్లదోమ ఆశిస్తుందని , వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. సమగ్ర యాజమాన్య పద్ధతులతో తక్కువ ఖర్చుతో అధిక లాభాలు పొందవచ్చాన్నారు. కార్యక్రమంలో శాస్త్రవేత్త కిరణ్, రైతులు రాములు, వెంకటాచారి, ఎల్లయ్య, మల్లారావు పాల్గొన్నారు.